స్నేహమంటే వారిదే..



సుభాష్‌నగర్ : స్నేహబంధానికి ప్రభుత్వ పాఠశాల, కళాశాల (ఖిల్లా) 1978–79 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు చిరునామాగా నిలుస్తున్నారు. 2005నుంచి ఆ బ్యాచ్ విద్యార్థులందరూ ప్రతియేటా ఆగస్టు మొదటి ఆదివారం ఫ్రెండ్ షిప్ డేను ఘనంగా జరుపుకుంటున్నారు. అంతేగాకుండా పిల్లల పెళ్లిళ్లు, మనువళ్లు, మనుమరాళ్ల శుభకార్యాలు, పదవీ విరమణలు, షష్టి పూర్తి, తదితర కార్యక్రమాలను స్నేహితులందరి సమక్షంలో నిర్వహించుకుంటున్నారు. 2005 నుంచి క్రమం తప్పకుండా కరోనా సమయంలోనూ ఒకచోట చేరి వేదికను పంచుకున్నారు.

చిట్ల శ్రీనివాస్ స్ఫూర్తితోనే..

1978–79 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన చిట్ల శ్రీనివాస్ 2005లో అందరినీ ఒక వేదికపైకి చేర్చారు.



స్నేహితుల దినోత్సవం రోజు కలిసిన 1978-79 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు (ఫైల్)

బ్యాచ్‌లో 40 మంది వరకు విద్యార్థులు ఉండేవారు. కానీ దురదృష్టవశాత్తు అందరినీ కలిపిన తర్వాత ఒక ఫ్రెండ్‌షిప్ డే మాత్రమే చిట్ల శ్రీనివాస్ వారితో జరుపుకున్నాడు. ఆ తర్వాత స్నేహితుల దినోత్సవానికి ముందే గుండెపోటుతో మృతిచెందాడు.

నేడు కులకర్ణి వెంకట్‌రావు ఇంట్లో..

ప్రతి ఏడాది ఒక్కో స్నేహితుడి ఇంట్లో స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ఆ బ్యాచ్ ప్రత్యేకం. మొదటిసారి కుమార్‌గల్లీలోని బ్యాంగిల్ స్టోర్‌లో కలిశాం. ఈ ఏడాది ఆదివారం సాయంత్రం 5 గంటలకు బ్యాచ్‌కు చెందిన కులకర్ణి వెంకట్‌రావు ఇంట్లో స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకోనున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 30 మంది వరకు ఈ వేడుకలకు హాజరవుతారు.

సంతోషంగా గడుపుతాం



2005లో చిట్ల శ్రీనివాస్ మా అందరినీ ఒక చోటికి చేర్చాడు. ఆ తర్వాత ఆయన మరణించాడు. ప్రతి స్నేహితుల దినోత్సవం రోజు కలవాలని అప్పుడే అందరం నిర్ణయించుకున్నాం. ప్రతిఏటా ఒక్కొక్కరి ఇంట్లో కలుసుకుంటాం. భవిష్యత్‌లోనూ ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తాం.

– వెంకటేశ్వర్లు, బ్యాచ్ సభ్యులు

ఆర్థికంగా ఆదుకున్న స్నేహం

• సేవలో ముందున్న 'ఎంబీ-83' విద్యార్థులు

నిజామాబాద్ సిటీ : కష్టాలలో ఉన్న తమతో పాటు చదువుకున్న స్నేహితులు ఆదుకునేందుకు ఎంబీ 83(మాణిక్‌భవన్ 1983 బ్యాచ్) పూర్వ విద్యార్థులు సేవలో ముందున్నారు. కష్టాల్లో ఉన్న తోటి స్నేహితులను ఆదుకునేందుకు ఎంబీ 83 స్నేహహస్తం అనే సొసైటీను 25 జూలై 2021లో ఏర్పాటు చేసుకున్నారు. సొసైటీ చైర్మన్‌గా డీఆర్‌డీఎల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసచారిని, అధ్యక్షుడిగా జాలిగం మధుసూదన్ వర్మ, కార్యదర్శిగా ఎస్ సత్యనారాయణస్వామి, కోశాధికారిగా ఎం రవీందర్‌ను నియమించుకున్నారు. ఈ సొసైటీలో 80 మంది పూర్వ విద్యార్థులు చేరారు. ప్రతి విద్యార్థి ప్రతినెలా రూ. 500లు నుంచి మొదలుకుని ఎవరి స్థోమతను బట్టి వారు సొసైటీలో జమ చేస్తున్నారు. ఇప్పటివరకు ఆర్థికంగా బలంగా లేని స్నేహితుల కుమారులు, కూతుళ్ల పెళ్లిళ్లు, స్నేహితులకు ప్రమాదాలు జరిగితే సొసైటీ ద్వారా ఆదుకుంటున్నారు. స్నేహితుల్లో సతీష్‌కుమార్ యాదవ్ ఏడేళ్ల క్రితం ప్రమాదంలో గాయపడగా ఆయన కుటుంబాన్ని ఆదుకున్నారు. ఇప్పటిదాకా రూ. 6.40 లక్షలు ఇచ్చి ఆదుకున్నారు. త్వరలో వృద్ధాశ్రమం నిర్మించేందుకు ప్రణాళిక వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



స్నేహితుడికి ఆర్థిక సాయం చేస్తున్న మిత్రులు

నిరుద్యోగులకు భృతి ఇవ్వాల్సిందే..

సుభాష్‌నగర్ : రాష్ట్రంలోని నిరుద్యోగులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీమేరకు నిరుద్యోగ భృతి రూ.3016 ఇవ్వాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేవైఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 2018 ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకూ ఏ ఒక్కరికీ ఇచ్చిన పాపానపోలేదన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం పార్లమెంట్ కన్వీనర్ బంటు రాము, రాష్ట్ర కార్యదర్శి ఎర్రం సుధీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమందు విజయ్ కృష్ణ, నాయకులు పల్నాటి కార్తీక్, నికిత్, మున్నా గౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మున్సిపల్ సమస్యలు పరిష్కరించండి

ఖలీల్‌వాడి : నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ మంద మకరందును శనివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నగర కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు చంద్రసింహ, కార్యదర్శి భూపతి, డ్రైవర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణ్, వినోద్ తదితరులున్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి





అదనపు కలెక్టర్ యాదిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, డిచ్‌పల్లిలో..

సుభాష్‌నగర్ : వాతావరణంలో వచ్చిన పెనుమార్పుల కారణంగా విద్యార్థులకు కళ్ల కలక వేగంగా వ్యాపిస్తోందని, కావున గురుకులాలు, పాఠశాలల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం నరేందర్, కర్క గణేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అదనపు కలెక్టర్ యాదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే అషూ ర్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

డిచ్‌పల్లి : రాష్ట్రవ్యాప్తంగా కళ్లకలక, వైరల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాపంథా డిచ్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం డిచ్‌పల్లి మండల వైద్యాధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

నిజామాబాద్ సిటీ : సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా ఇతర అంటు వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అయుష్ అధికారి డాక్టర్ రమణమోహన్ అన్నారు. శనివారం నగరంలోని పూలాంగ్ ప్రభుత్వ పాఠశాలలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కళ్ల కలక వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం సీజనల్ వ్యాధుల గురించి ముద్రించిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసి వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం నాగరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైద్యుడు రమణమోహన్

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సిరికొండ : జీపీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు వారు మద్దతు తెలిపారు. ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్, మండలాధ్యక్షుడు భూమేష్, గంగారెడ్డి, రాజు, బొర్రన్న, రాజన్న పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్ సిటీ: రూరల్ మండలం తహసీల్దార్‌గా బదిలీపై వచ్చిన జే అనురోధ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇక్కడ పనిచేసిన అనిల్‌కుమార్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌కు బదిలీ అయ్యారు. నిర్మల్‌లో పనిచేస్తున్న అనురోధ్ బదిలీపై నిజామాబాద్ రూరల్‌కు వచ్చారు.

నిజామాబాద్ డిపో ఎదుట నిరసన



ఖలీల్‌వాడి : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుపై గవర్నర్ తాత్సారం చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని డిపో–1 వద్ద కార్మికులు శనివారం ఉదయం ఆర్టీసీ ఉద్యోగులు నిరసన తెలిపారు. ప్రభుత్వం పంపించిన ఆర్టీసీ బిల్లును గవర్నర్ ఆమోదం తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేస్తాం



నిజామాబాద్ నాగారం : నుడా పరిధిలో ఉన్న గ్రామాల్లో మరింత అభివృద్ధి చేస్తామని నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని నుడా కార్యాలయంలో నుడా బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నుడా ద్వారా చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. నుడా ద్వారా 8 మండలాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. నుడా వైస్ చైర్మన్ మంద మకరందు, సీపీఓ శ్యామ్‌కుమార్, జెపీఓ ప్రవీణ్, డిప్యూటీఈఈ ముస్తాక్, ఎఈ శంకర్, సభ్యులు కూరపాటి రమేష్, యం సంతోష్, అక్తర్, రాజేంద్ర ప్రసాద్, మల్లేష్ గుప్త, అంబాదాస్ తదితరులున్నారు.

క్లుప్తంగా

బీజేపీ జాతీయ అధికార ప్రతినిధికి సన్మానం



సుభాష్‌నగర్ : హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా, అధికార ప్రతినిధుల వర్క్‌షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆపార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ రాజ్యసభ సభ్యుడు జాఫర్ అసలంను జిల్లా నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, లింగంపల్లి లింగం,అనిల్,సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో 31 రోజులుగా చేస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఐ నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు, కారోబార్లు ధర్మానంద్, శ్రీనివాస్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



సుభాష్‌నగర్ : రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి వై ఓమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగ్‌రావు, అనిల్, ప్రమీల, సంధ్యారాణి, స్వప్న, శ్రీలేఖ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సుకు అంగన్‌వాడీలు



ఖలీల్‌వాడి : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సుకు శనివారం జిల్లా నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. వెళ్లినివారిలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షులు దేవగంగు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. స్వర్ణ, కోశాధికారి చంద్రకళ తదితరులున్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



ఖలీల్‌వాడి : మాజీ ఎంపీ కేవీపీ రాంచందర్ రావుని వారి నివాసంలో శనివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ, రాజకీయ పరిస్థితులను గురించి ఆయన వివరించగా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు యూత్ కృషి చేయాలని కేవీపీ పేర్కొన్నారన్నారు.

కాంగ్రెస్ వల్లే రుణమాఫీ ప్రకటన



సిరికొండ : కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాల వల్లనే సీఎం కేసీఆర్ రుణమాఫీని ప్రకటించారని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అరికెల నర్సారెడ్డి తెలిపారు. మండలంలోని తాటిపల్లి గ్రామంలో పార్టీ నాయకులతో, గ్రామస్తులతో శనివారం సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడం వల్లనే సీఎం ఆఘమేఘాల మీద రుణమాఫీని అమలు చేస్తున్నాడని తెలిపారు. కొండూర్‌లో పలువురిని పరామర్శించారు. పార్టీ మండలాధ్యక్షుడు రవి, డీసీసీ అధికార ప్రతినిధి నర్సయ్య, నాయకులు నరేష్ ఉన్నారు.

నిరుద్యోగులను మోసం చేశారు



ఖలీల్‌వాడి : రాష్ట్రంలోని నిరుద్యోగులను, విద్యార్థి, యువతను సీఎం కేసీఆర్ సర్కార్ మోసం చేసిందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో నిరుద్యోగులు, యువత కేసీఆర్‌కు సత్తా చూపాలన్నారు. సిటీ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చింటు, బొల్లాపల్లి చరణ్, రంజిత్, రమేష్ పాల్గొన్నారు.

ప్రతి కూలీకి పని కల్పించాలి

డిచ్‌పల్లి : జాబ్ కార్డు కలిగి ఉండి పని అడిగిన ప్రతి కూలీకి ఉపాధిహామీ పనులు కల్పించాలని డీఆర్‌డీవో చందర్‌నాయక్ ఆదేశించారు. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాలు బాగా కురుస్తున్నందున క్షేత్రస్థాయిలో హరితహారం మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించాలన్నారు. ప్రతి గ్రామంలో ఐదు కామన్ ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న క్రీడాప్రాంగణాలను పూర్తి చేయాలని, కాలువల హద్దుల వెంట మొక్కలు నాటాలన్నారు.ఏపీవో సుధాకర్, టీఏలు, ఎఫ్ఐలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా సంఘాల కు నిర్దేశించిన బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం డిచ్‌పల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ సీసీ లు, సీవోల తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం నాగరాజు, సీసీలు, సీవోలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీవో చందర్‌నాయక్

బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగించాలి



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న ఆకుల లలిత



డిచ్‌పల్లిలో..



నగరంలోని కసాబ్‌గల్లీలో..

జక్రాన్‌పల్లి : తల్లి పాలే బిడ్డకి అమృతం, తల్లి పాలు గురించి ప్రతి ఒక్క తల్లికి అవగాహన అవసరం ఉందని తెలంగాణ స్టేట్ ఉమెన్స్ కో–ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆకుల లలిత పేర్కొన్నారు. శనివారం జక్రాన్‌పల్లి మండలంలోని నల్లగట్టు తండాలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళ శిశు సంక్షేమశాఖ (ఐసీడీఎస్ ఆర్మూర్) ఆధ్వర్యంలో ప్రాజెక్టు స్థాయి తల్లిపాల వారోత్సవాల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి ఆకుల లలిత హాజరై మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు దివ్యౌషధమన్నారు. డీడబ్ల్యువో రసూల్ బి, సీడీపీవో పద్మ భార్గవి, ఏసీడీపీవో జ్యోతి, అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

నిజామాబాద్ సిటీ : నగరంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం నగరంలోని కసాబ్‌గల్లీ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సూపర్‌వైజర్ వినోద గర్భవతులకు, బాలింతలకు, లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు అన్నప్రాసన చేశారు. వినాయక్‌నగర్ సెక్టార్ అంగన్‌వాడీ టీచర్ సందీప్ తదితరులున్నారు.

డిచ్‌పల్లి : బిడ్డ పుట్టగానే గంటలోపు లేదా వీలైనంత త్వరగా బిడ్డకు ముర్రుపాలు తాగించాలని, అవి బిడ్డకు మొదటి వ్యాధినిరోధక టీకాగా పని చేస్తుందని సీడీపీవో స్వర్ణలత సూచించారు. శనివారం సాంపల్లి తండా, మేలయతండ, గుడితండ అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ రాథోడ్ జగదీష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత, హనుమాన్‌నగర్ తండ సర్పంచ్ బోడ సునీత రఘు, ఎంపీటీసీ రాథోడ్ బిక్యా, ఉప సర్పంచ్ సోనరమేష్, సుదాం తదితరులున్నారు.

పశువులకు టీకాలు

ధర్పల్లి : మండల కేంద్రంలో శనివారం పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశు మండల వైద్యాధికారి గంగాప్రసాద్,సిబ్బంది పశువులకు టీకాలు వేశారు. 500 గేదెలకు, 108 ఆవులకు టీకాలు వేసినట్లు సిబ్బంది తెలిపారు. ఎంపీపీ నల్ల సారిక, సర్పంచ్ బాలరాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి రైతులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



నిజామాబాద్ నాగారం : ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వైద్యరత్న అవార్డు వచ్చిన సందర్భంగా శనివారం జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు వైద్యుడు జలగం తిరుపతిరావును శాలువతో ఘనంగా సన్మానించారు. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏటీఎస్ శ్రీనివాస్, నవీపేట్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మాణిక్యేశ్వర్ రావు, రమేష్, అంజయ్య తదితరులున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	76,900
22 క్యారెట్స్	56,432		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	60	80	దోసకాయ	20	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	100	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	50	బీట్‌రూట్	35	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	100	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	60	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బ్లడ్ అండ్ చాకోల్-10.50
	బ్రో (తెలుగు)- 1.40,4.40,7.30, 10.30
స్క్రీన్-2	మెగ్-2(ఇంగ్లీష్)- 11.00,4.40, 10.40
	బేబి-2023(తెలుగు)-1.30
	ఎల్.జి.ఎమ్ - 7.40
స్క్రీన్-3	సూర్య సన్ఆఫ్ కృష్ణన్ (తెలుగు)- 10.25,1.30,4.30,10.30
	బేబి-2023(తెలుగు)- 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మెగ్-2(తెలుగు)3డీ -11.10,1.50, 4.30,7.10,9.50
స్క్రీన్-2	బ్రో(తెలుగు)-10.50,1.45,4.40 7.35,10.30
	మెగ్-2(తెలుగు)3డీ-10.45,1.25 లుగు)-4.05
	మెగ్-2(ఇంగ్లీష్)3డీ-7.20, 10.00
స్క్రీన్-3	ఎల్.జి.ఎమ్(తెలుగు)-11.50 6.00
	కృష్ణగాడు అంటే ఒక రేంజ్(తెలుగు)-3.05
	బ్రో(తెలుగు) -9.15
స్క్రీన్-4	బేబి(తెలుగు)-12.35 6.30 10.00
	మిస్టేక్(తెలుగు)- 4.05
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	మెగ్-2(తెలుగు) - 10.00, 2.00
	సూర్య సన్ఆఫ్ కృష్ణన్-6.00,9.00
లలితామహల్	ఎల్.జి.ఎమ్
విజయ్	బేబి

సంక్షిప్తం

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



సిరికొండ : మండల కేంద్రానికి చెందిన సుమయ్య బేగంకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ నాయకులు శనివారం అందచేశారు. సుమయ్యబేగం అనారోగ్యానికి గురి కాగా ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ. 44 వేలు మంజూరు చేయించారు.

మనిషికి జ్ఞానేంద్రియాలు ముఖ్యమైనవి

ఖలీల్‌వాడి : మనుషికి శరీర అవయవాల్లో జ్ఞానేంద్రియాలు ముఖ్యమైనవని, ఇందులో కళ్లు చాలా ప్రధానమైనవని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ సునీత కుంచాల అన్నారు. శనివారం జిల్లా కోర్టులోని న్యాయసేవ సదన్‌లో శ్రీ చక్షు ఆప్టికల్ సహ కారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కంటి వైద్యుడు మనోజ్ కుమార్ పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. న్యాయసేవ సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, లాయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తరుణ్ చుగ్‌ను కలిసిన జిల్లా నాయకులు

సుభాష్‌నగర్ : బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, తెలంగాణ ఇన్‌ఛార్జి తరుణ్ చుగ్‌ను జిల్లా నాయకుడు బుస్సాపూర్ శంకర్ శనివారం ఢిల్లీలోని జాతీయ కార్యాలయంలో కలిశారు. శంకర్ మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అర్వింద్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి



నిజామాబాద్ నాగారం : ప్రతిఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని జిల్లా పరిషత్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీ కార కార్యక్రమం శుక్రవారం రాత్రి నగరంలోని సందీప్ గా ర్డెన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ హాజరై మా ట్లాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జిలకర విజయానంద్, చింతల గంగాదాస్ కార్యవర్గం చేత లయన్స్ ఏరియా కో–ఆర్డినేటర్ లక్ష్మినారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు పి.బసవేశ్వర రావు,డి.పెంటయ్య, ప్రోగ్రామ్ చైర్మెన్ కరిపె రవీందర్, పర్మినెంట్ ప్రాజెక్ట్స్ కార్యదర్శి డి యాదగిరి, శ్రీనివాస రావు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

సిరికొండ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విక్కీయాదవ్ తెలిపారు. మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు పార్టీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. నాయకులు నరేష్, భూషణ్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రమేష్, ఆసిఫ్, అఖిల్, అజయ్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

నేడు ఫుట్‌బాల్ జిల్లాస్థాయి ఎంపికలు

నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాగారంలోని రాజారం స్టేడియంలో సీనియర్ విభాగంలో పురుషులకు మాత్రమే ఎంపికలు ఉంటాయని జిల్లా అధ్యక్షుడు షకీల్, కార్యదర్శి జావిద్ ఒక ప్రకటనలో తెలిపారు.